ChimataMusic.com
Patha Patala Parnasala

# గాలి మళ్ళింది నీ పైనా.. గోల చేస్తుంది నా లోనా

చిత్రం: యుగపురుషుడు (1978)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

గాలి మళ్ళింది నీ పైనా.. గోల చేస్తుంది నా లోనా

ఆగనంటుంది.. రేగమంటుంది.. ఆపైన అడగకు ఏం జరిగినా!!

ఆ.. హా.. హా.. గాలి మళ్ళింది నీ పైనా

ChimataMusic.com

చరణం 1:

వయసల్లే వచ్చింది జడివానాPatha Patala Parnasala

తడిముద్ద చేసింది పైపైనా

సెగ ఎగిసి వచ్చింది లోలోనా..

మొగగాలితో దీన్ని చల్లార్చుకోనా

హా.. హా.. హా.. హా.. గాలి మళ్ళింది నీ పైనా.. గోల చేస్తుంది నా లోనా

చరణం 2:

వానేమి చేస్తుంది వయసుండగా

వయసేమి చేస్తుంది జత ఉండగా

జత కుదిరి తీరాలి చలి ఉండగా

చలిమంట ఎందుకూ నేనుండగా??

హా..హ్హో.. గాలి మళ్ళింది నీ పైనా.. గోల చేస్తుంది నా లోనా

ఆగనంటుంది.. రేగమంటుంది.. ఆపైన అడగకు ఏం జరిగినా

హా.. హో.. గాలి మళ్ళింది నీ పైనా..

చరణం 3:

పదహారు దాటే ప్రాయానా.. పరవళ్ళు తొక్కే చిన్నదానా

పదహారు దాటే ప్రాయానా.. పరవళ్ళు తొక్కే చిన్నదానా

వేడెంత ఉన్నదో నీలోనా!

ఆ.. వేడెంత ఉన్నదో నీలోనా!

ఈ వేళ తేలాలి నా జతలోనా

ఆ.. ఆ.. ఆ.. హా..హ్హో.. గాలి మళ్ళింది నీ పైనా..

ChimataMusic.com
Patha Patala Parnasala